క్లుప్తంగా

ఘనంగా మరిడిమాంబ తీర్థ మహోత్సవం



చీపురువలస గ్రామంలో ఊరేగిస్తున్న చెక్క గుర్రాలు

కొత్తవలస: మండలంలోని చీపురువలస గ్రామంలో మరిడిమాంబ అమ్మవారి తీర్థం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్క గుర్రాలను ప్రత్యేకంగా అలంకరించి భక్తి శ్రద్ధలతో గ్రామంలో ఊరేగించారు. అమ్మవారి గుడిని ప్రత్యేక పుష్పాలతో అత్యంత సుందరంగా అలకంరించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మచ్చ రామస్వామి, కొత్తవలస మేజర్ పంచాయతీ సభ్యుడు లెంక సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ



క్రీడాకారులకు క్రీడాసామగ్రి అందజేస్తున్న ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు

జామి: ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో విజేతలుగా నిలిచి నియోజకవర్గ స్థాయిలో అర్హత సాధించిన క్రీడాకారులకు ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు తదితరులు శుక్రవారం క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ పోటీల క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులు ప్రతిభను గుర్తించి వెలికితీసేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సతీష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, గ్రీనరి అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, వైస్ ఎంపీపీ గేదెల వెంకటరావు, పలువురు సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

తెలగ కులస్తులను బీసీల్లో చేర్చాలి



జామిలో డీటీ సునీతకు వినతిపత్రం అందజేస్తున్న తెలగ సంఘం నేతలు

జామి: తెలగ కులస్తులకు బీసీ రిజర్వేషన్ కల్పించాలని మండల తెలగ కులస్తుల సంఘం నేతలు తహసీల్దార్ కార్యాలయంలో డీటీ సునీతకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలగ కులస్తులు చాలా మంది దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నారని తెలిపారు. భవన కార్మికులుగాను, రైతు కూలీలగాను, సన్నకారు రైతులుగా అత్యధిక శాతం ఉన్నారని చెప్పారు. 1962వ సంవత్సరానికి ముందు తమకు రిజర్వేషన్ ఉండేదని తరువాత కాలంలో తొలగించారని వాపోయారు. ప్రభుత్వం స్పందించి బీసీల్లో చేర్చి రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో తెలగ సంఘం నేతలు శాశనపల్లి సర్పంచ్ వెంకటఅప్పారావు, అట్టాడ సర్పంచ్ పి.అమ్మన్నదొర, వైఎస్సార్‌సీపీ కార్యదర్శి తోట మధుసూధన్‌రావు, ఏఆర్‌పేట పీఏసీఎస్ అధ్యక్షుడు పి.కనకరాజు తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జామి: మండలంలోని అలమండ, కలగాడ 11 కేవీ ఫీడర్‌కు సంబంధించి గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు విద్యుత్ శాఖ ఏఈ దేముడుబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లు మెయింటెనెన్స్ పనులు నిమిత్తం శిరికిపాలెం, కలగాడ, మామిడి పల్లి సత్యనారాయణ పురం, చంద్రంపేట గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వేలం వాయిదా

చీపురుపల్లి: పట్టణంలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం నిర్వహించిన బహిరంగ వేలం వాయిదా పడినట్టు దేవదాయ శాఖ కార్యనిర్వాహక అధికారి జి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం పుణ్యగిరి ఈఓ కె.నాగేంద్ర, ఆలయ కమిటీ నేతృత్వంలో చీరలు, కొబ్బరిముక్కలు పొందేందుకు బహిరంగ వేలం నిర్వహించినట్టు తెలిపారు. అయితే వేలం పాడేందుకు పాటదారులు హాజరవ్వకపోవడంతో తాత్కాలికంగా వాయిదా వేసినట్టు పేర్కొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

గజపతినగరం: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల స్థాయి పార్టీ విస్తృత సమావేశం శనివారం నిర్వహించనున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, జెడ్పీటీసీ గార తవుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఏఎంసీ చైర్మన్, సర్పంచ్‌లు, జేసీఎస్ కన్వీనర్లు, ఎంపీటీసీలు, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నామినేటెడ్ డైరెక్టర్లు, ముఖ్య నాయకులు హాజరు కావాలని కోరారు.

ఊరూవాడా.. అంబేడ్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకం



బొండపల్లి: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారీ కాంస్య విగ్రహాన్ని విజయవాడలోని స్వరాజ్ మైదానంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అంబేడ్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఇచ్చిన పిలుపు మేరకు అన్ని చోట్ల క్షీరాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పలువురు పిలుపునిచ్చారు. అంబేడ్కర్ సేవలను కొనియాడారు. క్షీరాభిషేకాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



గజపతినగరం: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ గార తవుడు తదితరులు



చీపురుపల్లి: అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు



జామి: అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేం చేసి పూలమాలలు వేస్తున్న జెడ్పీటీసీ సరయు, ఎంపీపీ అరుణ తదితరులు



వేపాడ: వేపాడలో అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం అనంతరం పూలమాలలువేసి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు



మెరకముడిదాం: గాతాడలో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్‌వీరమణరాజు తదితరులు



ఎస్.కోట: దేవీ జంక్షన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు, ఎంపీపీ సోమేశ్వరరావు తదితరులు



చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు



లక్కవరపుకోట : అరకు - విశాఖ రోడ్డులో బీసీ హాస్టల్ జంక్షన్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు తదితరులు



గుర్ల: తహసీల్దార్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

ప్రజారోగ్య పరిరక్షణకే ‘ఆరోగ్య సురక్ష’



బొండపల్లి: ముద్దూరులో రోగులకు మందుల కిట్లును అందజేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, సర్పంచ్ పైడిపునాయుడు, వైద్య సిబ్బంది

ప్రజల ఆరోగ్యమే రాష్ట్ర ప్రభుత్వం మహాభాగ్యంగా భావిస్తుందని, అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరాలు శుక్రవారం పలుచోట్ల జరిగాయి. వీటిని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. శిబిరాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి శిబిరాల్లో వైద్య సిబ్బంది మందులు పంపిణీ చేశారు. – సాక్షి నెట్‌వర్క్



దత్తిరాజేరు : పెదమానాపురంలో ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి



గుర్ల: రోగులకు మందులు అందజేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, ఇతర నాయకులు



చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి మండలం అర్తమూరు గ్రామంలో రోగులకు మందుల కిట్లు అందజేస్తున్న సర్పంచ్ కుమార్ తదితరులు

సీఎం సభకు తరలిరండి

- ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

బొండపల్లి: భీమిలిలో ఈ నెల 25న జరగనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేయడానికి నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య సూచించారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 మధ్యాహ్నం 3 గంటలకు ఈ సభ జరగనున్నదని పెద్ద ఎత్తున ప్రతి పంచాయతీ నుంచి పార్టీ శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలోని సర్పంచ్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, గృహసారథులు వలంటీర్లు పెద్ద ఎత్తున హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత నాయకులపైనా ఉందన్నారు. సమావేశంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నాయకులు, కార్యకర్తలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నట్టు తెలిపారు. ప్రతి పంచాయతీ నుంచి విధిగా నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారు సైతం వచ్చేలా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీపీ చల్లా చలం నాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.వి.ప్రభూజీరాజు, జిల్లా కార్యదర్శి గొట్టిముక్కల శివరామరాజు వర్మ, వైస్ ఎంపీపీ జి.ఈశ్వర్రావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బోద్దల చిన్నంనాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

పోలింగ్ కేంద్రాల పరిశీలన



మెరకముడిదాం: బుధరాయవలస పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ దీపిక



బొండపల్లి: కనిమెరకలోని ఎంపీపీ స్కూల్‌లోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ ప్రభాకరరావు, ఎస్‌ఐ లక్ష్మణరావు

మెరకముడిదాం: మండలంలోని బుధరాయవలస పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ దీపిక శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో అవసరమైన వసతులు ఉన్నాయా.. లేదా...అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ట్రైనీ ఎస్పీ మండా జవలి ఆల్ఫాన్స్, డీఎస్పీ శ్రీనివాస్‌చక్రవర్తి, సీఐ ఉపేంద్ర ఉన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

బొండపల్లి: మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను శుక్రవారం గజపతినగరం సీఐ ఎన్.వి.ప్రభాకరరావు పరిశీలించారు. మండలంలోని బోడసింగిపేట, కనిమెరక గ్రామాల్లోని ఎంపీపీ స్కూళ్లలో గల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ముందస్తుగా కేంద్రాలను పరిశీలించడంతో పాటు కేంద్రాలలో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలను పరిశీలించినట్టు సీఐ తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ కసిరెడ్డి లక్ష్మణరావు, కనిమెరక గ్రామ సర్పంచ్ సిరిపురం ఆదినారాయణ ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

గంట్యాడ: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎస్.ఐ సురేంద్రనాయుడు శుక్రవారం పరిశీలించారు. పెదమజ్జిపాలేం, కొండతామరపల్లి, గంట్యాడ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

- నేడూ కొనసాగనున్న శిక్షణ తరగతులు



ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన శిక్షణలో పాల్గొన్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు



వేపాడ: పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై వివరిస్తున్న ఈఓపీఆర్‌డీ ఉమా

కొత్తవలస/లక్కవరపుకోట: కొత్తవలస, లక్కవరపుకోట మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణా కార్యక్రమాన్ని ఆయా మండలాల ఎంపీడీఓలు వై.పద్మజ, కె.రూపేష్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. శిక్షణా కార్యక్రమం రెండో రోజుల పాటు నిర్వహించనున్నట్టు తెలిపారు. గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. పంచాయతీలకు వచ్చే రాబడులు, సౌకర్యాలు కల్పన, అవసరాల కల్పన ప్రాధాన్యతలను గుర్తించి నిధులు ఖర్చు చేసే విధానంపై నోడల్ అధికారులు వివరించారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను సుమారు 43 రకాల పనులను నిర్వహించుకోవచ్చునని తెలిపారు. ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వేపాడలో...

వేపాడ: వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈఓపీఆర్‌డీ జి.ఉమా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరీ, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, దాయిరి ముత్యాలమ్మ, పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి శానిటేషన్, తాగునీరు, ఎన్ఆర్‌ఈజీఎస్, నిధుల ద్వారా గ్రామంలో సీసీ రోడ్డు, కాలువలు నిర్మాణం, జీత భత్యాలు తదతర అభివృద్ధి పనులకు ప్రణాళికల తయారు చేయడంపై ఈఓపీఆర్‌డీ ఉమా వివరించారు. కార్యక్రమంలో పలువురు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మూడేళ్ల క్రితమే వారు పార్టీని వీడారు..



విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

మెరకముడిదాం: మూడేళ్ల క్రితం జరిగిన పంచాయతీ ఎన్నికలకు ముందే పార్టీని వీడి వెళ్లిపోయిన వారు ఇటీవల టీడీపీలో చేరినంత మాత్రాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని మెరకముడిదాం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు అన్నారు. మండలంలోని సోమలింగాపురం గ్రామంలో విలేకరులతో వారు శుక్రవారం మాట్లాడారు. ఇటీవల సోమలింగాపురానికి చెందిన కొందరు టీడీపీ తీర్థం పుచ్చుకోవడంపై ఒక పత్రికలో లేని అంశాలను ఎత్తి చూపించడంపై వారు మండిపడ్డారు. గత పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిపై స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి పంచాయతీ వార్డు మెంబర్‌గా కూడా చిత్తుగా ఓడిపోయిన వాళ్లు ఇప్పుడు టీడీపీలో చేరితే లేని ఆర్భాటాలను చేసి ‘మంత్రి బొత్స సత్యనారాయణ కోటలకు బీటలని’ రాయడం ఆ పత్రికకు, ఆ పార్టీ నాయకులకు ఎంతవరకు సమంజసమో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. గతంలో ఆ పార్టీలో ఉన్న వారికే మరలా కండువాలను వేసి వైఎస్సార్ సీపీ నుంచి భారీగా టీడీపీలో చేరినట్లు చూపించుకోవడం వారికే తగునన్నారు. ఇక గద్దె బాబూరావు విషయానికి వస్తే అతను ఏ రోజు ఏ పార్టీలో ఉంటారో అతనికే తెలియదని ఎద్దేవా చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ తలచుట్ల హరిబాబు, ఎంపీటీసీ ఎస్.సీతారామరాజు, బుదరాయవలస సర్పంచ్ తమ్మినాయుడు, ఆర్ఈసీఎస్ మాజీ వైస్ చైర్మన్ ఎస్.కృష్ణమూర్తిరాజు పాల్గొన్నారు.